




SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 19 మే 2022







## జగన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను ఎన్నో రకాలుగా బాధలకు గురిచేస్తోంది: పంతం నానాజీ

**జగన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను ఎన్నో రకాలుగా బాధలకు గురిచేస్తోంది: పంతం నానాజీ**

శతఘ్ని న్యూస్: కాకినాడ రూరల్ నియోజకవర్గం రూరల్ మండలం తురంగి గ్రామకమిటీ అధ్యక్షులు పితాని తేజ అధ్యక్షతన.. జనసేన పార్టీ రాజకీయ వ్యవహారల కమిటీ సభ్యులు, కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీ స్వగృహం గొడరిగుంటలో సమావేశం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పంతం నానాజీ కమిటీ వారితో మాట్లాడుతూ.. జగన్ రెడ్డి ప్రభుత్వంవలన ప్రజలను ఎన్నో రకాలుగా బాధలకు గురిచేస్తోంది. ఇసుక, గ్యాస్, నిత్యావసర వస్తువులు, పెట్రోలు మొదలగునవి మరియు మద్యం అమ్మగా వచ్చిన డబ్బులు జగన్ రెడ్డి సొంత ఖజానాకి మల్లించడం వలన ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవు అని ప్రజలను ఏమర్చుతున్నారు. సామాన్యుడికి అందుబాటులో లేకపోవడం, రేషన్, పెన్షన్ సరిగా అందివ్వక పోవడం, ఆర్టీసీ చార్జీలు పెంచేయడం తదితర అంశాలపై ప్రశ్నించేవారిపై, దౌర్జన్యం, దుర్మార్గాలు, అరాచకాలు సృష్టించడం ఏమిటీ అని ప్రశ్నించేవారిపై దాడులు చేయడం చాలా దారుణం. దీన్ని మేము పూర్తిగా ఖండిస్తున్నాము. జగన్ రెడ్డి ప్రభుత్వంలో ఏ ఒక్కరు కూడ సంతోషంగా లేరు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం గ్రామ పంచాయతీలకి వచ్చే నిధులను వేరే వాటికీ మల్లించడం, పంచాయతీలు అభివృద్ధకి అడ్డుపడటం, పంచాయతిలలో సరైన సదుపాయాలు కల్పించక పొగా ప్రజలవద్ద నుండి లేని వాటికీ కూడా పన్నులు కట్టించుకోవడం చాలా దారుణమని అధికారులు వాటిపై దృష్టి పెట్టి సమస్యలు వెంటనే పూర్తిచేయాలని. లేని పక్షంలో జనసైనికులతో కలిసి గ్రామాల్లో ప్రజలపక్షాన పోరాడతమని తెలిపారు.. త్వరలో అన్నీ గ్రామాల్లో పర్యటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు కరెడ్ల గోవింద్, తూరంగి జనసేన నాయకులు, గ్రామ కమిటీ సభ్యులు, గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు, రాష్ట్ర, జిల్లా, మండల కమిటీ నాయకులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.



## పవనన్న ప్రజాబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయండి: కేతంరెడ్డి వినోద్ రెడ్డి



శతఘ్ని న్యూస్: పవనన్న ప్రజాబాటతో నెల్లూరు సిటీ నియోజకవర్గంలో ప్రతి ఇంటికి మీ సేవకుడినై వస్తున్నాను, ఆశీర్వదించండి. ఏడాది పాటు సాగే పవనన్న ప్రజాబాట నెల్లూరు 3వ డివిజన్, మైపాడు రోడ్డు, ప్రశాంతి నగర్, డీజీపీ కళ్యాణ మండపం దగ్గర.. మే 19న (గురువారం) ఉదయం 7:30 గంటలకు ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా జనసేన పార్టీ నెల్లూరు సిటీ నియోజకవర్గ జనసేన నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలియజేసారు.







SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

గురువారం, 19 మే 2022




## డా. పసుపులేటి హరిప్రసాద్ ఆధ్వర్యంలో జనసేనలో చేరికలు



శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై నగిరి నియోజకవర్గం నుంచి జై భీమ్ సంస్థ వ్యవస్థాపకులు మాజీ సర్పంచ్ పి.రామచంద్రన్ తన అనుచరులతో కలిసి జనసేన పార్టీ పీఏసీ సభ్యులు, చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా. పసుపులేటి హరిప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బత్తిన మధు బాబు, రాష్ట్ర కార్యనిర్వహణ కమిటీ సభ్యులు పగడాల మురళి, రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి ఆకెపాటి సుభాషిణి, జిల్లా వీరమహిళా విభాగం కో ఆర్డినేటర్ శ్రీమతి ఆకుల వనజ, జిల్లా అధికార ప్రతినిధి మెరుపుల మహేష్, జిల్లా కార్యదర్శి దేవర మనోహర్, జిల్లా సంయుక్త కార్యదర్శి స్వామి నాథన్, సీనియర్ నాయకులు ముక్కు సత్యవంతుడు, గోపి రాయల్, మరియు నగిరి నియోజకవర్గ మండల అధ్యక్షులు మరియు వీర మహిళలు, జన సైనికులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ కృష్ణ - గుంటూరు జిల్లాల నాయకులతో విస్తృత సమావేశం



శతఘ్ని న్యూస్: కొణిదల నాగబాబు గారి ఆధ్వర్యంలో జనసేన పార్టీ కృష్ణ మరియు గుంటూరు జిల్లాల కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి కృష్ణ మరియు గుంటూరు జిల్లాల వివిధ నియోజకవర్గాల నుండి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ఈ సమావేశ ముఖ్య ఉద్దేశం నియోజకవర్గాల వారీగా పార్టీ స్థితిగతులు, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, నియోజకవర్గంలో నాయకులు పనితీరు గురించి నాగేంద్ర బాబు అడిగి తెలుసుకున్నారు.

అదేవిధంగా రాబోయే రోజుల్లో ప్రతి నియోజకవర్గానికి తన పర్యటన ఉంటుందని తెలియజేశారు. వైసీపీ ప్రభుత్వ బెదిరింపులకు, జనసైనికులు భయపడాల్సిన పని లేదని.. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కలిసి పని చేయాలని తెలియజేశారు.

గతంలో పార్టీకి పనిచేసిన ప్రతి ఒక్కరిని కలుపు పోవాలని సూచించారు.

తన నాయకుడు పవన్ కళ్యాణ్ అని తెలియజేశారు జనసేన పార్టీ అధ్యక్షుడిగా పవన్ కళ్యాణ్ గారు ఏ నిర్ణయం తీసుకున్నా తాను కట్టుబడి ఉంటానని తెలియజేశారు.

పెదన నియోజవర్గం నుండి జనసేన పార్టీ నాయకుడు ఎస్.వి. బాబు ఈ సమావేశంలో పాల్గొని.. పెదన నియోజవర్గం సమస్యలను నాగేంద్రబాబుకు వివరించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతిని, అక్రమాలను నాగేంద్ర బాబు గారి దృష్టికి తీసుకువచ్చారు. ఎస్.వి బాబుతో పాటు నియోజకవర్గం నుండి పుప్పల శ్రీనివాస్, బండిరెడ్డి సుబ్రమణ్యం పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ ఆశయ సాధనకై అన్నదాన కార్యక్రమం నిర్వహించిన జనసేన పార్టీ...!!




★ఆకలి తీర్చే ఆంధ్రుల అన్నపూర్ణ డొక్క సీతమ్మ ఆశయ సాధనకై అన్నదాన కార్యక్రమం నిర్వహించిన జనసేన పార్టీ...!!

శతఘ్ని న్యూస్: కాకినాడ జిల్లా పిఠాపురం టౌన్: ఆశ వక్తిత్వం ఆశయం మానవత్వం ఆశయసాధలో నాతోటి మనిషులు ఆకలితో ఉండకూడదని బలమైన సంకల్పంతో లంక గన్నవరంకి చెందిన ఆంధ్రుల అన్నపూర్ణ డొక్క సీతమ్మ తనకు ఉన్నంతలోనే ఉభయగోదావరి జిల్లాల్లో అందరి ఆకలి తీర్చే అమ్మగా పేరునొందిన డొక్క సీతమ్మ గారి ఆశయాలకు అణుగుణంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి ఆశయాల మేరకు బుధవారం పుణ్య మంతుల సూర్య నారాయణ మూర్తి స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో గర్భిణీ స్త్రీలకు ఇతర పేషంట్లు కు భోజనం పంపిణీ కార్యక్రమాన్ని చేబట్టగా పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ చార్జ్ శ్రీమతి మాకినీడి శేషుకుమారి ముఖ్య అతిథిగా పాల్గొని ఆస్పత్రిలో గర్భిణిలకు పేషంట్లకు భోజనం అందజేసారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాకినీడి శేషుకుమారి మాట్లాడుతూ.. ఆంధ్రుల అన్నపూర్ణ డొక్క సీతమ్మ గారు ఆకలితో అలమటించేవారిని కడుపునింపి ఆకలితీర్చే అమ్మగా ఆదర్శ మూర్తిగా గుర్తింపు నొందిన పుణ్య మూర్తి శ్రీ డొక్క సీతమ్మ గారి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని మా అధినేత పవన్ కళ్యాణ్ గారు ఇలాంటి మాతృమూర్తులను ఇన్స్పరేషన్ గా తీసుకుని ఆ భావజాలంతో ముందుకి సాగాలని.. ఆలోచన విధానాన్ని అనుసరిస్తూ.. సమాజసేవ చేయాలనే సంకల్పంతో బుధవారం మన పిఠాపురం ప్రభుత్వ ఆస్పత్రిలో పేషంట్లకు అన్నదానం చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా.. ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు..! ఈ కార్యక్రమంలో పుణ్యవంతులు సూర్యనారాయణ మూర్తి, గొల్లప్రోలు మండల ప్రెసిడెంట్ అమరాది వల్లి రామకృష్ణ, యండ్రపు శ్రీనివాస్, నమ శ్రీకాంత్, కనకం అశోక్, కసిరెడ్డి నాగేశ్వరరావు, జనసైనికులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 19 మే 2022


## జనసైనికులకు అండగా నిలబడిన కందుల దుర్గేష్ మరియు బోడపాటి శివదత్

శతఘ్ని న్యూస్: తుని జనసేన మరియు వైఎస్ఆర్సీపీ కార్యకర్తల మధ్య జరిగిన గొడవలో జనసైనికుల పై పోలీస్ కేస్ నమోదు చేయడం జరిగింది. ఈ క్రమంలో.. వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు పెట్టిన పోలీస్ కేస్ ఉపసంహరించుకుని.. జనసైనికులను స్టేషన్ నుంచి బయటకు పంపించే వరకూ.. ఉదయం నుంచి రాత్రి వరకూ అక్కడే వుండి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్, మరియు రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ జనసైనికులకు అండగా నిలబడడం జరిగింది. పదవులు అలంకరణ కోసం కాదు భాధ్యత కోసం అని జనసేన నాయకులు ఈ సందర్భంగా నిరూపించారు. ఇది జనసేన పార్టీ అంటే.



## సి.బి.ఐ దత్తపుత్రుడా అనుచిత వ్యాఖ్యలు మానుకోకపోతే.. ప్రజలు సరైన గుణపాఠం చెబుతాం: మాకినీడి



శతఘ్ని న్యూస్: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, పిఠాపురం నియోజవర్గం, పిఠాపురం జనసేన పార్టీ ఇన్చార్జి శ్రీమతి శేషుకుమారి బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. సి.బి. ఐ దత్తపుత్రుడు జగన్ మోహన్ రెడ్డి ఇటీవల జరిగిన సభలో పవన్ కళ్యాణ్ గారి మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని, అన్ని విధాల ప్రాజలను బాదుడికి గురిచేసిన సీఎం, మా అధినేత పై బురద జల్లే ప్రయత్నం మానుకొకపోతే జనసేన సరైన గుణపాఠం చెబుతుందని.. అభివృద్ధి మరచి అవమాన మాటలతో కాలం వెల్లబుచ్చుతున్నారని.. అభివృద్ధి వైపు నడిపించక పోగా.. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన మీకు ప్రజలు సరైన గుణపాఠం చెప్తారు.. జైలు రెడ్డి గారు ఒకటి గుర్తుపెట్టుకోండి మీ తండ్రిని చూసి ఓటు వేసి గెలిపించారు.. కానీ మీరు చేసింది ప్రజలకు ఏమీ లేదు. మీ ఎమ్మెల్యేలతో గడప గడప ప్రోగ్రామ్ పెట్టారు. కానీ మీ కార్యకర్తలు గడపలు దగ్గరికి కాదు సామాన్య ప్రజల దగ్గరకు వెళ్లి సమస్యలు అడిగే ధైర్యం లేదు మీకు.. రాష్ట్రమంతా పవన్ కళ్యాణ్ గారి వైపు చూస్తున్నారు.. ఆయన కౌలు రైతులకు భరోసాగా చేపట్టిన కార్యక్రమం ఒక రైతన్న కుటుంబానికి అండగా జనసేనాని భరోసా కల్పిస్తూ చేస్తున్నారు. ఈ ప్రభుత్వం చేయలేని పని మా అధినేత 30 కోట్లతో సొంత కష్ట జీతంతో తోచిన సాయం చేసి.. వారికి అండగా నిలిచిన ఏకైక అధినాయకుడు పవన్ కళ్యాణ్ గారు. అటువంటి మా నాయకుని విమర్శిస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఖబడ్దార్ అన్ని ఆమె అన్నారు.

## గుంటూరు జిల్లా మహిళా సదస్సు ను జయప్రదం చేయండి: పార్వతి నాయుడు

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ మహిళా వింగ్ కో ఆర్డినేటర్ శ్రీమతి బి. పార్వతి నాయుడు ఆధ్వర్యంలో.. గుంటూరు జిల్లా మహిళా సదస్సు మే 20 వ తారీఖున అనగా శుక్రవారం జరుగనున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా.. జొన్నలగడ్డ గ్రామ మహిళలందరూ మీటింగుకి వచ్చి జయప్రదం చేయవలసిందిగా పార్వతి నాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో బి.మల్లికా, పి.వరలక్ష్మి మరియు వీర మహిళలు పాల్గొన్నారు.



## వెంకట లక్ష్మి వివాహ నిమిత్తం జనసేన పార్టీ ఆర్థిక సాయం

శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లా, గిద్దలూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బెల్లంకొండ సాయిబాబు ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం 5 గంటలకు అర్ధవీడు మండలము, అర్ధవీడు గ్రామంలో దేరంగుల శ్రీనివాసులు, శ్రీమతి నాగమ్మ కుమార్తె వెంకట లక్ష్మి వివాహ నిమిత్తం జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి కాల్వ బాల రంగయ్య చేతుల మీదుగా ₹5000 రూపాయలు,100 కేజీల బియ్యం సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి లంకా నరసింహా రావు, అర్ధవీడు మండల అధ్యక్షులు కలగొట్ల అల్లురయ్య నాయకులు షేక్ జాకీర్, బిర్రే శేషాద్రి నాయుడు, తోట కేశవ, అంబటి దాసు బాబు, కోంకాల రంగస్వామి, సయ్యద్ దౌలత్, పిక్కిలి మస్తాన్, షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.



## పవన్ కళ్యాణ్ ను విమర్శించే అర్హత ముఖ్యమంత్రి జగన్ కు లేదు: ఆదాడ, జమ్ము

శతఘ్ని న్యూస్: విజయనగరం, రాష్ట్రంలో ఆత్మహత్యల చేసుకున్న కౌలు రైతులకు అండగా నిలుస్తూ.. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తన సొంత నిధులతో 30 కోట్ల రూపాయలను నష్టపోయి ఆత్మహత్యలకు పాల్పడిన 3000 కుటుంబాలకు లక్ష చొప్పున తన వంతుగా చిన్న వెసులుబాటును కల్పించేలా సహాయం చేస్తుంటే.. దాన్ని కుడా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రెడ్డి విమర్శించడం తన కుసంస్కారాన్ని తెలియజేస్తుందని జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు, జమ్ము ఆదినారాయణ అన్నారు.

బుధవారం ఉదయం కలెక్టరేట్ కూడలిలో ఆదాడ మోహనరావు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి వారిరువురు నాయకులు మాట్లాడుతూ..

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, పవన్ కళ్యాణ్ చేస్తున్న సహాయానికి అభినందించాల్సింది పోయి దత్త పుత్రుడు అంటూ మాట్లాడి, అసలు ఆత్మహత్య చేసుకుని ప్రభుత్వ సహాయం పొందని ఒక్క కుటుంబాన్ని అయినా గుర్తించారా అని ముఖ్యమంత్రి అనడం హాస్యాస్పదంగా ఉందని, ఇచ్చే పరిహారాన్ని తప్పించుకోవాలని అనేక మార్గాలను అన్వేషించి పరిహారం పొందాల్సిన కౌలు రైతు కుటుంబాలను లెక్కల్లో నుంచి తప్పించి ఆ డబ్బుతో నాయకుల జేబులు నింపుకుంటున్నారని విమర్శించారు. ఇప్పటికైనా పవన్ కళ్యాణ్ ను ఆదర్శంగా తీసుకుని ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబాలన్నిటిని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు.






SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 19 మే 2022





## జనసేన ఆధ్వర్యంలో రామేశ్వరానికి వాటర్ ట్యాంకర్

శతఘ్ని న్యూస్: తూర్పుగోదావరి జిల్లా, రాజోలు వేసవి కాలంలో నీటి ఎద్దడికి ప్రజలు ఇబ్బందిపడుతుండడంతో జనసేనపార్టీ చిరుపవన్ సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతిరోజు ప్రజలకు మంచి నీళ్ళు అందేవిధంగా వాటర్ ట్యాంకర్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వాటర్ ట్యాంక్ ద్వారా బుధవారం రామేశ్వరం గ్రామంలో నీరు అందక ఇబ్బందులు పడుతున్నవారికి జనసేన నాయకులు సఖినేటిపల్లి మండల జనసేనపార్టీ అధ్యక్షులు గుబ్బల ఫణికుమార్ ట్రాక్టర్ డిజల్ కి ఆర్థిక సహకారం అందించగా రామేశ్వరం జనసైనికుల ద్వారా త్రాగునీరు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామేశ్వరం జనసైనికులు పాల్గొనడం జరిగింది.




## ఇచ్ఛాపురం జనసేన ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

శతఘ్ని న్యూస్: ఇచ్ఛాపురం, పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు ఇచ్ఛాపురం నియోజకవర్గంలో సుమారు నాలుగు సంవత్సరాల కాలంలో తిప్పన దుర్యోధన రెడ్డి జనసైనికులు సాయంతో 5000 మందికి పైగా రక్తదానం చేయించడం జరిగింది. బుధవారం ఇచ్ఛాపురం మండలం తులసిగాం పంచాయతీలో ఇన్నేసుపేట దుంగు భాస్కర్ రెడ్డి మరియు గ్రామ జనసైనికుల సహాయంతో బ్లడ్ క్యాంప్ నిర్వహించి సుమారు 51మందికి పైగా రక్తదానం చేశారు. ఇప్పటి వరకు 6 బ్లడ్ క్యాంప్ లు నిర్వహించడం జరిగింది. రక్తదానం క్యాంపుకి ముఖ్య అతిథులుగా జనసేన పార్టి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్, ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త దాసరి రాజు, మత్స్యకార విభాగం నాగుల హరి బెహరా ఈ కార్యక్రమం జరిగింది. జనసేన రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ తిప్పన దుర్యోధన రెడ్డి మాట్లాడుతూ ఉద్దానం ప్రాంతంలో రక్తం అందక ఎవరూ కూడా మరణించకూడదని ఒక ముఖ్య ఉద్దేశంతో జనసైనికుల సాయంతో రక్తం అందించిన ప్రతి ఒక్క జన సైనికుడికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ ప్రతి ఒక్కరు ముఖ్యంగా యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరైన జనసేన నాయకులు జనసేన వీర మహిళలు జనసైనికులు అభిమానులు.




## మంచినీటి బోరు బాగు చేయించిన జనసేన కార్పొరేటర్

శతఘ్ని న్యూస్: గాజువాక నియోజకవర్గం, 64 వ వార్డు గంగవరం గ్రామం గంగా యూత్ వీధి, చోడిపిల్లి దాసు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆరు నెలల నుండి మంచినీళ్లు బోరు మూత పడిందని. స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని 64 వ వార్డు కార్పొరేటర్ దల్లి గోవింద రెడ్డికి ఫిర్యాదు చేయగా ఆయన వెంటనే స్పందిస్తూ కేవలం 24 గంటల్లోనే మంచినీళ్లు బోరు బాగు చేయించారు. ఈ కార్యక్రమానన్ని విశాఖపట్నం జిల్లా జనసేన పార్టీ మాజీ పార్లమెంటు అధికార ప్రతినిధి సిహెచ్ ముసలయ్య ఆర్గనైజ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ గంగయ్య, పైడ్రాజు, దేవుడు, మసేను తదితరులు పాల్గొన్నారు.



## పలు కుటుంబాలను పరామర్శించిన పితాని

శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం జనసేనపార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు ముమ్మిడివరం జనసేనపార్టీ నియోజకవర్గ ఇంచార్జి పితాని బాలకృష్ణ తాళ్ళరేవు మండలం కాపులపాలెం గ్రామంలో అకాల మరణం చెందిన మగాపు తాతారావు చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు మరియు ఉప్పు పొంగల గ్రామంలో అకాల మరణం చెందిన ముడికి శ్రీను చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు 2000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు, మరియు జార్జిపేట గ్రామంలో అకాలమరణం పొందిన కోల శ్రీనివాసు చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు మరియు జార్జిపేట గ్రామంలో అకాలమరణం చెందిన సలాది రాంబాబు చిత్రపటానికి నివాళుర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఐ పోలవరం మండలం గుత్తినదీవి గ్రామంలో అకాల మరణం చెందిన మారిశెట్టి బ్రహ్మాజీ గారికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు మరియు టి. కొత్తపల్లి గ్రామంలో అకాల మరణం చెందిన కాళ్ళ గోపాలకృష్ణ చిత్రపటానికి నివాళుర్పించి వారి కుటుంబ సభ్యులు పరామర్శించారు. వారి వెంట జనసేనపార్టీ తాళ్ళరేవు మండల కన్వీనర్ అత్తిలి బాబురావు, ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ ముత్యాల జయ, వంగా త్రిమూర్తులు, మండల ప్రధాన కార్యదర్శి దూడల స్వామి, కడలి కొండ, ఎం మణికంఠ, పెద్దిరెడ్డి సతీష్, పంపన సూరిబాబు, నీలం లోవరాజు, ముమల జయప్రకాష్, గుత్తల బాలకృష్ణ, కనిడి నాని, వై దశరద, రాయుడు గోవిందు, దవులురి శ్రీనివాస్, రాంబాబు, జనసేనపార్టీ ఐ పోవరం మండల అధ్యక్షులు మద్దింశెట్టి పురుషోత్తం, ఎం.పి.టి.సి లంకనపల్లి జమ్మి, గుత్తెనదీవి జనసేన పార్టీ గ్రామ ప్రెసిడెంట్ యిండుగుల రామకృష్ణ, సవరపు వెంకటేష్, ఉద్దిశ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



## కిడ్నీ సమస్యతో బాధపడుతున్న వ్యక్తిని పరామర్శించిన పితాని

శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం, జనసేనపార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు ముమ్మిడివరం జనసేనపార్టీ నియోజకవర్గ ఇంచార్జి పితాని బాలకృష్ణ తాళ్ళరేవు మండలం కుప్పంగల గ్రామంలో కిడ్నీ సమస్యతో బాధపడుతున్న ముడికి అమీర్ కుమార్ ని పరామర్శించారు. వారి వెంట జనసేనపార్టీ తాళ్ళరేవు మండల కన్వీనర్ అత్తిలి బాబు రావు గారు, ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ ముత్యాల జయ, వంగా త్రిమూర్తులు, మండల ప్రధాన కార్యదర్శి దూడల స్వామి, కడలి కొండ, ఎం మణికంఠ, పెద్దిరెడ్డి సతీష్, పంపన సూరిబాబు, నీలం లోవరజు, ముమల జయప్రకాష్, గుత్తల బాలకృష్ణ, కనిడి నాని, వై దశరద, రాయుడు గోవిందు, దవులురి శ్రీనివాస్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## చలివేంద్రం ద్వారా మజ్జిగ పంపిణీ చేసిన జనసేన ఎంపీటిసి కనకదుర్గ



శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, అమలాపురం రూరల్ చిందాడగరువు జనసేన ఎంపీటిసి మోటూరి కనకదుర్గ, ఆమె భర్త మోటూరి వెంకటేశ్వరరావు గ్రామంలో ఎండాకాలం సందర్భంగా ఉపాధి హామీ పథకంలో 120 మంది ఉపాధి కూలీలకుమజ్జిగ అందచేశారు. అలాగే అమలాపురం ఏపిఎస్ఆర్టిసి ఆవరణలో మజ్జిగ చలివేంద్రం ద్వారా ఆర్టీసీ కార్మికులకు మరియు ప్రయాణికులకు 200మందికి మజ్జిగ అందచేసి దాహం తీర్చారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 19 మే 2022





## అబ్దుల్ అబు అక్రమ అరెస్ట్

శతఘ్ని న్యూస్: పుట్టపర్తి నియోజకవర్గం, ఉజ్వల ఫౌండేషన్ లో అక్రమ భూకబ్జాల పై జిల్లా ఇంచార్జ్ మంత్రి జయరామ్ రావడంతో వైఎస్ఆర్ పార్టీ ఎమ్మెల్యే ఇంటిని జనసేన జిల్లా ప్రధన కార్యదర్శి అబ్దుల్, డాక్టర్ తిరుపతేంద్ర, సిపిఐ నాయకులు ముట్టడించడంతో అక్రమ అరెస్ట్ చేసి బుక్కపట్నం పోలీస్ స్టేషన్ కు తరలించారు.



## నాగంపాలేం గ్రామ ఉపాధి కూలీలతో కరిమజ్జి మల్లీశ్వారావు భేటీ..!

శతఘ్ని న్యూస్: శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల నియోజకవర్గంలో లావేరు మండలం నాగంపాలేం గ్రామంలో.. సోసైటి బ్యాంకు మాజీ చైర్మన్, జనసేన పార్టీ నాయకులు కరిమజ్జి మల్లీశ్వారావు మరియు జనసేన పార్టీ నాయకులు పోట్నూరు లక్ష్మునాయుడు బుధవారం ప్రజలవద్దకు వెళ్లి.. వారిని నేరుగా పలకరిస్తూ.. ఘనంగా పవనన్న ప్రజాబాట చేపట్టారు.

జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రిగా చేసుకోవడమే లక్ష్యం అంటూ.. ఎచ్చెర్ల నియోజకవర్గంలో ఆ పార్టీ నాయకులు చేపట్టిన పవనన్న ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా.. నేడు నియోజకవర్గంలో ప్రతి చెరువులో ఉన్న ప్రజలను కలవడం జరిగింది. ఇంటింటికి తిరిగే పవనన్న ప్రజాబాట ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించి 45 రోజులు పాటు సుదీర్ఘంగా ప్రజలు దగ్గరకు వెళ్లి పలు కుటుంబాలను పలుకరిస్తూ.. ముందుకు సాగడం జరిగింది. ఈ సందర్భంగా కరిమజ్జి మల్లీశ్వారావు, పోట్నూరు లక్ష్మునాయుడు మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలనే లక్ష్యంతో తాము ప్రారంభించిన పవనన్న ప్రజాబాటకు ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తోందన్నారు. గత ఎన్నికల సందర్భంగా ఒక్క ఛాన్స్ జగన్ కి ఇద్దాం అని ఓటేసిన వారెవరూ ఈ సారి వైసీపీకి ఓటు వేసేందుకు సిద్ధంగా లేరన్నారు. ఈ కార్యక్రమంలో నాగంపాలేం గ్రామ పెద్దలు, మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## దత్తిరాజేరు మండలంలో పర్యటించిన తుమ్మి లక్ష్మీ రాజ్

శతఘ్ని న్యూస్: విజయనగరం జిల్లా గజపతినగరం నియోజకవర్గంలోని దత్తిరాజేరు మండలంలోని మారుమూల గ్రామాల్లో పర్యటించి మహిళల సమస్యలు తెలుసుకోవడం జరిగింది. అభివృద్ధి పేరుతో రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తూ కనీసం మంచినీటి సదుపాయం కూడా లేని అభివృద్ధి టౌన్ మధ్యలో బిల్డింగులు ఉంటే అభివృద్ధి కాదు జగన్ మోహన్ రెడ్డి రూరల్ ఏరియాలో కరెంటు నీరు మౌళిక సదుపాయాలు కల్పించడం అభివృద్ధి. జనసేన పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజలకు కనీస అవసరాలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని జనసేన వీర మహిళా విభాగం ఉత్తరాంధ్ర రీజనల్ కో ఆర్డినేటర్ తుమ్మి లక్ష్మీ రాజ్ అన్నారు.




## జనసైనికుడిపై వైస్సార్సీపీ కార్యకర్తల దాడి



శతఘ్ని న్యూస్: విజయనగరం, సోమవారం అర్ధరాత్రి విజయనగరం పట్టణంలో.. ధర్మపురిలో వైస్సార్సీపీ నాయకుని భూకబ్జాపై పోరాటం చేస్తున్న జనసైనికులు గౌరీశంకర్ పై వైస్సార్సీపీ కార్యకర్తలు దాడి చేయడం జరిగింది.

గాయపడిన గౌరీశంకర్ ప్రభుత్వ మహారాజ హాస్పిటల్ ల్లో వైద్యం తీసుకుంటున్న క్రమంలో విషయం తెలుసుకున్న జనసేన పార్టీ విజయనగరం జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు డోల రాజేంద్రప్రసాద్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు, త్యాడ రామకృష్ణారావు(బాలు), మిడతాన రవికుమార్ మంగళవారం గౌరీశంకర్ ను పరామర్శించి.. సమస్యపై ఆరాతీసి, న్యాయబద్ధంగా ముందుకు వెళ్లేందుకు అండగా ఉంటామని జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ హామీ ఇచ్చారు.







# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 19 మే 2022


## శ్రీ లక్ష్మీ నృసింహస్వామి తిరునాళ్ళలో జనసేన ప్రభ

శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గంలోని నకరికల్లు మండల కేంద్రంలో జరిగిన శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి తిరునాళ్ళ సందర్భంగా జనసైనికులు ఏర్పాటు చేసిన భారీ విద్యుత్ ప్రభను జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, పలువురు పార్టీ నాయకులు, జనసైనికులు మరియు వీరమహిళలతో కలసి సందర్శించడం జరిగింది.



## పక్షవాతంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం అందించిన బాబు పాలూరు



శతఘ్ని న్యూస్: బొబ్బిలి నియోజకవర్గం, గొల్లపల్లి జనసైనికుల ఆధ్వర్యంలో.. గొల్లపల్లి గ్రామానికి చెందిన ఇనిగంటి సత్యనారాయణ(తులసి) పక్షవాతంతో బాధపడుతూ.. ఆర్థికంగా కూడా ఇబ్బంది పడుతున్నారు.. విషయం తెలుసుకొన్న రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు జనసేన పార్టీ తరుపున సత్యనారాయణకు 10,000/- రూ.ల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గేదెల శివ, లెంక రమేష్, సంచాన గంగాధర్ మరియు గొల్లపల్లి జనసైనికులు అందరూ హాజరయ్యారు.

## దళితులను తడిగుడ్డతో గొంతు కోస్తున్న ముఖ్యమంత్రి జగన్ రెడ్డి – ఉన్నమట్ల ప్రేమ్ కుమార్



శతఘ్ని న్యూస్: ఇప్పటివరకు దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి ఈవిధంగా దళితులను మోషం చేయలేదని అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఎస్సి ఎస్టీల సంక్షేమం కోసం రూపాయి ఖర్చుపెట్టకపోగా ఎస్సి నిధులను తన సొంతపధకాలకు మళ్లించుకోవడం తడిగుడ్డతో గొంతుకోయడమే అవుతుందని. అంబేద్కర్ జిల్లా పేరు పెట్టడానికి వంకలు వెతికినప్పుడు చాలామందికి అర్ధం అయ్యిందని మేము ప్రశ్నలు అడుగుతుంటే పక్కదారి పట్టించడమో లేక వాగ్వాదాం పెట్టుకోవడమో చేస్తున్నారు తప్ప సమాధానం చెప్పే పరిస్థితి లో ప్రభుత్వం లేదని ఎద్దేవా చేశారు. ఇంటింటికి వస్తున్నపుడు బాధితులుగా మారిన ఓటర్లు అడిగే ప్రశ్నలకు వై.కా.పా నాయకులు నీళ్లు నములుతున్నారని, కనీసం ఉన్న మిగిలిన పదవీకాలం అయినా ఎస్సి ఎస్టీల సంక్షేమంపై దృష్టి పెట్టకపోతే ఓట్లు వేసిన వారే బూట్లతో తరుముతారని జనసేన జిల్లా నాయకుడు ఉన్నమట్ల ప్రేమ్ కుమార్ హెచ్చరించారు.

## జనసేన క్రియాశీలక సభ్యుల ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



శతఘ్ని న్యూస్: ముండ్లమూరు మండలంలోని ఈదర గ్రామంలో శ్రీశ్రీశ్రీ అష్టపద్మాల అంకమ్మ తల్లి తిరునాళ్ల సందర్భంగా జరుగుతున్న కార్యక్రమాలలో భాగంగా మంగళవారం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కమిటీ వాలంటీర్ శ్రీ నాగమల్లి దానామూర్తి మరియు క్రియాశీలక సభ్యుల ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ. సుమారు రెండువేలమంది భక్తులకు మజ్జిగ పంపిణీ చేయిడము జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## పిడుగురాళ్ల మున్సిపల్ కమిషనర్ కి జనసేన వినతిపత్రం



శతఘ్ని న్యూస్: పిడుగురాళ్ల మున్సిపాలిటీ పరిధిలో ఇంటింటికి వాటర్ కులాయి ట్యాప్ కలెక్షన్ ఇవ్వడానికి ఇంటి పన్ను ఆరు నెలల కాలపరిమితికి 500/- కంటే తక్కువ ఉన్న వారికి 200/- అదేవిధంగా ఇంటి పన్ను 500/- మించి ఉన్నవారికి 7500 రూపాయలు కట్టాలని సచివాలయ సిబ్బంది, పేర్లను నమోదు చేసుకోవడం జరుగుతుందని, అసలే ప్రజలు నిత్యావసర సరుకులు, నూనెలు, పప్పులు, అదేవిధంగా పెట్రోల్ మరియు డీజిల్ ధరలు పెరిగి మధ్య తరగతి కుటుంబం జీవించ లేని పరిస్థితుల్లో ఇప్పుడు ఇలా ఎప్పుడో వేసిన వాటర్ పైపులకు కుళాయిలు పైపులు బిగించి ప్రజల పై ఇంత పెద్ద ఎత్తున భారాన్ని మోపడం దారుణమని, ఎన్నికల ముందు ఇంటింటికి ఉచితంగా మంచినీరు అందిస్తామని చెప్పిన స్థానిక ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ఇంత పెద్ద ఎత్తున 7500/- రూపాయలు ప్రజలపై మోపడం దారుణమన్నారు, సంక్షేమం పేరుతో ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో లాక్కోవడం ఈ వైసీపీ ప్రభుత్వానికి చెల్లిందని ఇప్పటికైనా ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని పిడుగురాళ్ల పట్టణ ప్రజలకు మంచి నీటి కుళాయి పైపులను ఉచితంగా ఏర్పాటు చేయాలని పిడుగురాళ్ల జనసేన పార్టీ ఆధ్వర్యంలో పిడుగురాళ్ల మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పిడుగురాళ్ల మండల జనసేన పార్టీ అధ్యక్షులు కామిశెట్టి రమేష్, జిల్లా కార్యదర్శి కాసిం సైదా, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు దూదేకుల శ్రీను,నాయకులు బయ్యవరపు రమేష్, పెదకొలిమి కిరణ్ కుమార్, షేక్ మదీనా, షేక్ వలి, బేతంచెర్ల ప్రసాద్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు, అనాధ లకు, రోగులకు అన్నప్రసాద వితరణ



శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, అల్లవరంకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బండిగుప్త పాండురంగారావు కుమారుడు బండిగుప్త భార్గవ్ జన్మదినోత్సవ సందర్భంగా.. చిందాడగరువు జనసేన ఎంపీటీసి మోటూరి కనకదుర్గ, మోటూరి వెంకటేశ్వరరావుల సారధ్యంలో.. అమలాపురంలో.. ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో వృద్ధులకు, అనాథలకు, విలస గ్రామంలో.. కుష్టి రోగుల ఆశ్రమంలో ఎయిడ్స్ రోగులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసాద్ కాంపౌండర్ మిరా సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.







# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 19 మే 2022


## జనసేన పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవాన్నీ జయప్రదం చేయండి: పెండ్యాల శ్రీలత



శతఘ్ని న్యూస్: అనంతపురం జిల్లా కేంద్రంలోని బళ్ళారి బైపాస్ గాయత్రి నగర్, దినేష్ ఫుడ్స్ పై అంతస్తులో జనసేన పార్టీ జిల్లా కార్యాలయాన్ని గురువారం అట్టహాసంగా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా బుధవారం రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత జనసేన నాయకులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పెండ్యాల శ్రీలత మాట్లాడుతూ... మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ.. వారి రాజకీయ ఎదుగుదలకు బాటలు వేస్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పని చేస్తున్న తమ అధినేత పవన్ కళ్యాణ్ సారథ్యంలో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తామన్నారు. ముఖ్యంగా జనసేన పార్టీ విధివిధానాలను మహిళా లోకం లోకి తీసుకెళ్లి స్త్రీల మద్దతును బలంగా కూడగడుతమన్నారు. జనసేన సిద్ధాంతాలకు ఆకర్షితులై నేడు భారీ సంఖ్యలో చేరికలు ఉంటాయని జనసేన రాయలసీమ ప్రాంతీయ మహిళా విభాగం కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత పేర్కొన్నారు. నేటి కార్యాలయ ప్రారంభోత్సవానికి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఇన్చార్జిలు, పట్టణ మండల జిల్లా కమిటీ నాయకులు కార్యవర్గ సభ్యులు, జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ అనంతపురం జిల్లా మహిళా నాయకురాలు కాశెట్టి సావిత్రి, జిల్లా కార్యదర్శి కాశెట్టి సంజీవరాయుడు, నగర ప్రధాన కార్యదర్శి పెండ్యాల చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.


## నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో పవనన్న ప్రజాబాట – రోజు 2

★చెత్త తీయండి అంటే మునిసిపల్ సిబ్బంది సంబంధం లేదంటున్నారు
★పవనన్న ప్రజాబాటలో జనసేనపార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి వద్ద వాపోయిన ప్రజలు

శతఘ్ని న్యూస్: నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో కేతంరెడ్డి వినోద్ రెడ్డి చేపట్టిన పవనన్న ప్రజాబాట కార్యక్రమం రెండవ రోజు స్థానిక మైపాడు రోడ్డు వేణుగోపాల్ నగర్ లో కొనసాగింది. ఆ ప్రాంతంలోని ఆరు వీధుల్లో ఇంటింటికీ తిరిగి ప్రచార కరపత్రాన్ని పంచిపెట్టారు. ప్రతి ఇంటి వాకిలికి కాబోయే సీఎం పవన్ కళ్యాణ్ అంటూ స్టిక్కర్ అంటించారు. స్థానికులు వారి సమస్యలను కేతంరెడ్డికి వివరించారు. సావధానంగా ప్రతి ఒక్కరి సమస్యను విన్న కేతంరెడ్డి ఆ సమస్యలను తన డైరీలో వ్రాసుకుని ప్రతి ఒక్క సమస్య పరిష్కారం కోసం పోరాడతామని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ తాము చేపట్టిన పవనన్న ప్రజాబాట ద్వారా ప్రజలు వైసీపీ ప్రభుత్వం పై ఎంత అసహనంతో ఉన్నారో, ఎంత వ్యతిరేకతతో ఉన్నారో అర్థం అవుతోందన్నారు. రెండో రోజు ప్రజాబాటలో ఆరు వీధులు తిరిగితే వీధికొక సమస్య దాపురించి ఉందని విమర్శించారు. ముఖ్యంగా ప్రజలు దుర్గంధభరితంగా మారిన తమ వీధుల పరిస్థితిని తనకు వివరించారని తెలిపారు. ఈ ప్రాంతంలో ప్రతి ఇంటి నుండి 120 రూపాయలు చెత్త పన్ను విధిస్తున్నారని, కానీ చెత్త తీసేందుకు మాత్రం ప్రతి రోజు మునిసిపల్ సిబ్బంది రావట్లేదని ప్రజలు తెలిపారన్నారు. దీంతో కొన్ని సార్లు వీధులపైనే చెత్త వేయాల్సి వస్తోందని, ఆ సమయంలో అలా వీధుల్లో వేసిన చెత్తను సిబ్బంది తీసుకెళ్లట్లేదని ప్రజలు తెలిపారన్నారు. ఇటీవల ఈ ప్రాంతంలో సైడు మురికి కాలువల్లో మురికినంతా వీధుల్లోకి పూడిక తీసారని, కానీ ఆ పూడిక తీసిన మురికిని ఇప్పటివరకు మునిసిపల్ సిబ్బంది తొలగించలేదని, దీంతో దుర్గంధంతో వీధుల్లో తిరుగలేకున్నాం అని ప్రజలు తెలిపారన్నారు. మురికిని తీయండి అని మునిసిపల్ సిబ్బందిని అడిగితే తమ పని కేవలం ఇళ్ళ నుండి చెత్తను సేకరించడమే అని, వీధుల్లో మురికితో, చెత్తతో తమకు సంబంధం లేదని సమాధానం ఇస్తున్నారని ప్రజలు వాపోయారన్నారు. తాను తిరిగిన ఆరు వీధుల్లో అన్నింట్లోను ఇలాంటి పరిస్థితులే ఉన్నాయని కేతంరెడ్డి తెలిపారు. చెత్తకి పన్ను వేస్తున్న వైసీపీ పాలన మొత్తం చెత్తమయంగా ఉందని విమర్శించారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయితే ఇలాంటి చెత్త పరిస్థితులు ఉండవని, ఈసారి పవన్ కళ్యాణ్ గారికి అవకాశం ఇవ్వాలని ప్రతి ఇంటిలో ప్రతి ఒక్కరిని కేతంరెడ్డి వినోద్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పావుజెన్నీ చంద్రశేఖర్ రెడ్డి, జీవన్, ప్రభాకర్, శ్రీకాంత్, జాఫర్, సాయి, మహిళా నేతలు sk ఆలియ, శిరీష రెడ్డి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.



## వైకాపా ప్రభుత్వ పాలనలో గడప గడపలో సమస్యలే



శతఘ్ని న్యూస్: మదనపల్లె, ఈ నెల 11 నుండి వైకాపా ఎమ్మెల్యేలు చేపట్టిన గడప గడపకు వైకాపా కార్యక్రమంలో ప్రతి ఎమ్మెల్యేకి చేదు అనుభవాలే ఎదురవుతున్నాయి. ప్రజలు ఎమ్మెల్యేలను రోడ్లమీద నిలదీసి వారిని, ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తున్నారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, మౌళిక వసతులు, మహిళలకు రక్షణ మహిళ లపై తరచుగా జరుగుతున్న దాడులు, ఇలా ప్రతి ఒక్క సమస్య మీద ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శిస్తున్నారు .కొన్ని ప్రాంతాలలో ఎన్నికల అప్పుడు కనిపించిన ఎమ్మెల్యేలు ఇప్పుడు కనిపిస్తున్నారని నిలదీసిన రోజులు ఉన్నాయి. కొన్ని ప్రాంతాలలో ఎమ్మెల్యేలను అసలు ఊర్లోకి రానివ్వడం లేదు. మురుగు కాలువలు రహదారుల నిర్మాణం చాలా ఇబ్బంది పెడుతోంది అని, చాలాచోట్ల మంచినీటి సౌకర్యం లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గళమెత్తారు. అదే విధంగా పిల్లలు చదువుకుంటున్న భవనాలు పెచ్చులు ఓడుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ సెలవుల్లో బడులను బాగు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని, రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లు చాలా అధ్వానీ స్థితికి చేరుకున్నాయి, వర్షం కురిసినప్పుడు బురద నీరు నీరు ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు దీనిమీద ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి కనీసం గుంతలను పూడ్చాలని కోరారు. నిత్యావసర ధరలు పెంచడంతోపాటు పెట్రోల్ డీజిల్ ఆర్టీసీ చార్జీలు వైకాపా ప్రభుత్వంలో ఊహించని స్థాయికి పెరిగాయని ఆదాయం లేని రాష్ట్రంలో ఎలా బతకాలి ఈ విధంగా రేట్లు పెంచారని ప్రజలు ప్రభుత్వాన్ని విమర్శించారని జనసేన పార్టీ చిత్తూరు జిల్లా కార్యదర్శి దారం అనిత అన్నారు.

## పాయకరావుపేట నియోజకవర్గం నుండి జనసేన పార్టీలో భారీ చేరికలు

శతఘ్ని న్యూస్: పాయకరావుపేట నియోజకవర్గం మరియు మండలం నుంచి వెంకటనగరం గ్రామానికి చెందిన వై.ఎస్.ఆర్ కార్యకర్తలు రామాలయ యువజన సేవా సంఘం యూత్ 50 మంది యువకులతో పాటు పెద్దవాళ్ళు బుధవారం సీనియర్ నాయకులు గెడ్డం బుజ్జి ఆధ్వర్యంలో.. జనసేన పార్టీలో పార్టీలో చేరడం జరిగింది.

